Telugu Bhakti Pages

www.telugubhakti.com

Printer friendly version

Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.

Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

శ్రీమద్భగవద్గీత

ఓం శ్రీపరమాత్మనే నమః

అథ అష్టమోఽధ్యాయః - అక్షరపరబ్రహ్మయోగః

అర్జున ఉవాచ

1 కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।

అధిభూతం చ కిం ప్రోక్తమ్ అధిదైవం కిముచ్యతే ॥

కిం-తత్-బ్రహ్మ- కిం-అధ్యాత్మం-కిం-కర్మ-పురుషోత్తమ

అధిభూతం -చ-కిం-ప్రోక్తం-అధిదైవం-కిం- ఉచ్యతే

పురుషోత్తమ=కృష్ణా, తత్ = ఆ, బ్రహ్మ = బ్రహ్మము, కిం = ఏది, అధ్యాత్మం= అధ్యాత్మము, కిం= ఎట్టిది, కర్మ = కర్మము, కిం= ఎట్టిది, అధిభూతం= అధిభూతము, కిం = ఏది, ప్రోక్తం = చెప్పబడుచున్నది, అధిదైవం చ = అధిదైవముగ, కిం = దేనిని, ఉచ్యతే = అందురు.

అర్జునుడు పలికెను - ఓ పురుషోత్తమా ! బ్రహ్మ - అనగానేమి ? అధ్యాత్మము అనగానేమి ? కర్మ అనగా నేమి ? అధిభూతము అని దేనికి పేరు ? అధిదైవము అని దేనిని అందురు.

2 అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్ మధుసూదన।

ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥

అధియజ్ఞః-కథం-కః-అత్ర-దేహే-అస్మిన్-మధుసూదన

ప్రయాణకాలే-చ-కథం-జ్ఞేయః-అసి-నియతాత్మభిః

మధుసూదన=కృష్ణా, అస్మిన్ = ఈ, దేహే = దేహమునందు, అధియజ్ఞః= అధియజ్ఞుడు, కః= ఎవ్వడు, అత్ర = ఈ విషయము నందు, కథం = ఎట్లు, ప్రయాణకాలే చ = మరణకాలమునందును, నియతాత్మభిః= నియమింపబడిన ఆత్మ గలవారిచేత, కథం = ఎటుల, జ్ఞేయః=తెలియబడువాడవు, అసి = అగుచున్నావు.

ఓ మధుసూదనా ! అధియజ్ఞము అనగానేమి ? ఆ అధియజ్ఞము ఈ శరీరమునందు ఎట్లుండును ? అంత్యకాలమున మనస్సును నిగ్రహముచేసిన యోగులు నిన్నెట్లు తెలిసికొనగలరు ?

శ్రీభగవాన్ ఉవాచ

3 అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే ।

భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥

అక్షరం-బ్రహ్మ-పరమం-స్వభావః-అధ్యాత్మం- ఉచ్యతే

భూతభావోద్భవకరః-విసర్గః-కర్మసంజ్ఞితః

బ్రహ్మ= బ్రహ్మము, పరమం = పరమమ్మైనదియు, అక్షరం= క్షరము కానిదియు, స్వభావః= స్వభావము, అధ్యాత్మం= అధ్యాత్మము, ఉచ్యతే = చెప్పబడుచున్నది, భూత భావోద్భవకరః =భూతములకు స్వభావ జననములను చేయునట్టి, విసర్గః= విడుచుట, కర్మసంజ్ఞితః= కర్మమను పేరుగలది.

శ్రీ భగవానుడు పలికెను - బ్రహ్మమనగా సర్వశ్రేష్ఠుడు, శాశ్వతుడు, అధ్యాత్మము అనగా జీవాత్మ, పరమాత్మయందు లీనమైన సకల భూతములను బహిర్గతమొనర్చి, వాటి ఉత్పత్తి - అభ్యుదయములకు కారణమైన చేష్టను అనగా సృష్ట్యాదికర్మలను కర్మమనబడుచున్నది.

4 అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।

అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

అధిభూతం-క్షరః-భావః-పురుషః-చ-అధిదైవతం

అధియజ్ఞః-అహం- ఏవ--అత్ర-దేవే-దేహభృతాం-వర

దేహభృతాంవర=అర్జునా, అధిభూతం= అధిభూతము, క్షరః= నశించునట్టి, భావః= భావముగలది, పురుషః చ = పురుషుడును, అధిదైవతం = అధిదైవతము, అత్ర = ఈ, దేహే = దేహమునందు, అధియజ్ఞః= అధియజ్ఞుడును, అహం ఏవ=నేనే.

ఓ అర్జునా! ఉత్పత్తి వినాశశీలములైన పదార్థములు అన్నియును అధిభూతములు అనబడును. హిరణ్మయుడైన పురుషుడు అధిదైవము - దేహధారులలో శ్రేష్ఠుడవైన ఈ శరీరములలో అంతర్యామిగా ఉన్న నేనే - వాసుదేవుడనే అధియజ్ఞమును.

5 అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కలేవరమ్ ।

యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥

అంతకాలే-చ-మాం- ఏవ-స్మరన్-ముక్త్వా-కలేవరమ్

యః-ప్రయాతి-సః-మద్భావం-యాతి-న-అస్తి-అత్ర-సంశయః

యః= ఎవడు, అంతకాలే చ = మరణ సమయమునందు, మాం ఏవ = నన్నే, స్వరన్ = స్మరించుచున్నవాడై, కలేవరం= దేహమును, ముక్త్వా= విడిచి, ప్రయాతి =

వెడలుచున్నాడో, సః = వాడు, మద్భావం = నాభావమును, యాతి = పొందుచున్నాడు, అత్ర= ఈవిషయము నందు, సంశయః=సందేహము, న అస్తి = లేదు.

అంత్యకాలమునందైనను నన్నే స్మరించుచు దేహత్యాగమును చేసినవాడు నన్నే పొందును. ఇందేమాత్రము గూడ సంశయము వలదు.

6 యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కలేవరమ్ ।

తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః ॥

యం-యం-వా-అపి-స్మరన్-భావం-త్యజతి-అంతే-కలేవరం

తం-తం- ఏవ- ఏతి-కౌంతేయ-సదా-తద్భావభావితః

కౌంతేయ=అర్జునా, యః= ఎవడు, అంతే = అంత్యకాలమందు, యం యం భావం వా అపి = ఏయే భావమును, స్మరన్=తలచుచు, కలేవరం=దేహమును, త్యజతి = విడుచుచున్నాడో, సః=వాడు, సదా= ఎల్లప్పుడు, తత్ = ఆ, భావభావితః= భావమునే తలచినవాడై, తం తం ఏవ = ఆయాభావమునే, ఏతి = పొందుచున్నాడు.

కౌంతేయా ! మనుష్యుడు అవసానదశయందు ఏ ఏ భావములను స్మరించుచు దేహత్యాగము చేయునో అతడు మఱుజన్మలో ఆయాస్వరూపము లనే పొందుచున్నాడు.

7 తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ ।

మయ్యర్పితమనోబుద్ధిః మామేవైష్యస్యసంశయః ॥

తస్మాత్-సర్వేషు-కాలేషు-మాం-అనుస్మర-యుధ్య-చ

మయి-అర్పిత మనోబుద్ధిః-మాం- ఏవ- ఏష్యసి - అసంశయం

తస్మాత్=అందువలన, సర్వేషు = సమస్తమైన, కాలేషు = కాలములందును, మాం = నన్ను, అనుస్మర = అనుస్మరించుచు, యుధ్య చ = యుద్ధమును చేయుము, మయి =

నాయందు, అర్పిత = ఉంచబడిన, మనోబుద్ధిః= మనోబుద్ధులు కలిగి, మాం ఏవ = నన్నే, ఏష్యసి = పొందగలవు, అసంశయం= సందేహము లేదు.

కావున ఓ అర్జునా ! నీవు సర్వదా నన్నే స్మరించు చుండుము. యుద్ధమున కూడ చేయుము. నీ బుద్ధిని మనస్సును నాయందే నిల్పియున్నచో నిజముగా నన్నే పొందెదవు.

8 అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।

పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్ ॥

అభ్యాస యోగయుక్తేన-చేతసా-నాన్యగామినా

పరమం-పురుషం-దివ్యం-యాతి-పార్థ-అనుచింతయన్

పార్థ=అర్జునా, అభ్యాస యోగయుక్తేన = అభ్యాసమనెడి యోగముతో కూడినదియు, న అన్యగామినా = ఇతర విషయముల యందు ప్రవర్తింపనిదియు, చేతసా =మనస్సుచేత, దివ్యం = దివ్యుడు, పరమం= ఉత్తముడునైన, పురుషం = పురుషుని, అనుచింతయన్= స్మరించుచు, యాతి = (అతనినే) పొందుచున్నాడు.

మనస్సునందు వేరే ధ్యాస ఏ మాత్రమూ లేకుండ నిరంతరము పరమేశ్వరుని ధ్యానరూపయోగమునే సాధనచేయు మనుష్యుడు దివ్యపురుషుడైన పరమాత్మనే చేరును.

9 కవిం పురాణమనుశాసితారమ్

అణోరణీయాంసమనుస్మరేద్యః ।

సర్వస్య ధాతారమచింత్యరూపమ్

ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥

కవిం -పురాణం-అనుశాసితారం-అణోః-అణీయాంసం -అనుస్మరేత్-యః

సర్వస్య-ధాతారం-అచింత్యరూపం- ఆదిత్యవర్ణం-తమసః-పరస్తాత్

కవిం=సర్వజ్ఞుడు, పురాణం=శాశ్వతుడు, అనుశాసితారం=నియంతయు, అణోః= అణువుకంటెను, అణీయాంసం= సూక్ష్మడును, సర్వస్య= సమస్తమునకు, ధాతారం= ధాతయును, అచింత్యరూపం= ఊహింపశక్యముగాని రూపము గలవాడును, ఆదిత్యవర్ణం= సూర్యప్రకాశము గలవాడును, తమసః=చీకటికంటెను, పరస్తాత్ = వేరైన వాడును.

సర్వజ్ఞుడును, సనాతనుడును, అందరిని శాసించువాడును అణువు కంటెను సూక్ష్మమైనవాడును, సర్వప్రాణులను పోషించు వాడును, అచింత్య రూపుడును, సూర్యునివలె నిత్యచేతన ప్రకాశరూపుడును, అజ్ఞానాంధకారమును పారద్రోలువాడును ఐనపరమేశ్వరుని స్మరించువాడగు.......

10 ప్రయాణకాలే మనసాచలేన

భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।

భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్

స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥

ప్రయాణకాలే-మనసా-అచలేన-భక్త్యా-యుక్తః-యోగబలేన-చ- ఏవ

భృవోః-మధ్యే-ప్రాణం- ఆవేశ్య-సమ్యక్-సః-తం-పరం-పురుషం- ఉపైతి-దివ్యం

ప్రయాణకాలే=మరణకాలమునందు, అచలేన=చలనములేని, మనసా= మనస్సుతోడను, భక్త్వా=భక్తితోడను, యోగబలేన చ ఏవ= యోగబలముతోడను, యుక్తః= కూడినవాడై, భ్రువోః మధ్యే = భ్రూమధ్యమునందు, ప్రాణం= ప్రాణమును, సమ్యక్= నిలకడగా, ఆవేశ్య = నిలిపి, తం = ఆ పురుషుని, యః = ఎవడు, అనుస్మరేత్ = స్మరించునో, సః=

అతడు, దివ్యం = దివ్యుడును, పరం= సర్వోత్తముడునగు, పురుషం= పురుషుని, ఉపైతి = పొందుచున్నాడు.

అట్టి పరమభక్తుడు అంత్యకాలమునందు యోగబలము చేత భ్రుకుటీ మధ్యమున ప్రాణములను స్థిరముగా నిల్పి, నిశ్చలమైన మనస్సుతో స్మరించుచు దివ్యస్వరూపుడును, పరమపురుషుడును ఐన పరమాత్మనే చేరును.

11 యదక్షరం వేదవిదో వదంతి
విశంతి యద్యతయో వీతరాగాః ।
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి
తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥

యత్-అక్షరం-వేదవిదః-వదంతి విశంతి-యత్-యతయః - వీతరాగాః

యత్-ఇచ్ఛంతః-బ్రహ్మచర్యం-చరంతి-తత్-తే-పదం-సంగ్రహేణ-ప్రవక్ష్యే

వేదవిదః=వేదవేత్తలు, యత్=దేనిని, అక్షరం= అక్షరమని, వదంతి = చెప్పుచున్నారో, వీతరాగాః=రాగమును విడిచిన, యతయః= యతులు, యత్ = దేనిని, విశంతి= చేరుచున్నారో, యత్=దేనిని, ఇచ్ఛంతః= కోరుచున్నవారై, బ్రహ్మచర్యం=బ్రహ్మచర్యమును, చరంతి = పూనుచున్నారో, తత్ = అట్టి, పదం = స్థానమును, తే= నీకొరకు, సంగ్రహేణ= సంగ్రహమున, ప్రవక్ష్యే = వివరించి చెప్పుచున్నాను.

వేదవిదులైన విద్వాంసులు ఆ పరమాత్మను శాశ్వతుడు అని ప్రస్తుతింతురు - ఆసక్తిరహితులై యత్నశీలురైన సన్న్యాసులు ఆ పరమపదమునందే ప్రవేశింతురు. ఆ పరమపదమును కోరియే బ్రహ్మచారులు బ్రహ్మచర్యవ్రతమును ఆచరింతురు. అట్టి పరమపదమును గూర్చి సంగ్రహముగా నేను నీకు వివరింతును.

12 సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ ।

మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమ్ ఆస్థితో యోగధారణామ్ ॥

సర్వద్వారాణి-సంయమ్య-మనః-హృది-నిరుధ్య-చ

మూర్ధ్ని- ఆధాయ- ఆత్మనః-ప్రాణం- ఆస్థితః-యోగధారణాం

ఆత్మనః=తనయొక్క, సర్వద్వారాణి = సమస్త ఇంద్రియ ద్వారములను, సంయమ్య = నియమించి, మనః= మనస్సును, హృది = హృదయమునందు, నిరుధ్య చ = నిలిపి, మూర్ధ్ని = శిరస్సునందు, ప్రాణం= ప్రాణమును, ఆధాయ= ఉంచి, యోగధారణాం= యోగాభ్యాసమున, ఆస్థితః= ఉన్నవాడై.

సర్వేంద్రియములను నిగ్రహించి, మనస్సును హృదయమునందే స్థిరముగా నిలిపి, అట్లు వశమైన మనస్సుద్వారా ప్రాణములను సహస్రారమునందు స్థిరమొనర్చి, పరమాత్మధ్యానమునందే నిమగ్నుడై.

13 ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్ ।

యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిమ్ ॥

ఓం- ఇతి- ఏకాక్షరం-బ్రహ్మ-వ్యాహరన్- మాం - అనుస్మరన్

యః-ప్రయాతి-త్యజన్-దేహం-సః-యాతి-పరమాం-గతిం

బ్రహ్మ=పరబ్రహ్మ, ఓం ఇతి = ఓం అనెడి, ఏకాక్షరం= ఏకాక్షరమును, వ్యాహరన్= పలుకుతూ, మాం=నన్ను, అనుస్మరన్= స్మరించుచూ, దేహం=దేహమును, త్యజన్=త్యజించి, యః= ఎవడు, ప్రయాతి=పోవుచున్నాడో, సః=అతడు, పరమాం= ఉత్తమమైన, గతిం= గతిని, యాతి = పొందుచున్నాడు.

అక్షర బ్రహ్మస్వరూపమైన ఓంకారమును ఉచ్చరించుచు, ఆ ఓంకారమునకు అర్థస్వరూపుడను, నిర్గుణబ్రహ్మను ఐన నన్ను చింతించుచు దేహత్యాగ మొనర్చు వాడు మోక్షమును పొందుచున్నాడు.

14 అనన్యచేతాః సతతం యో మాం స్మరతి నిత్యశః ।

తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥

అనన్యచేతాః-సతతం-యః-మాం-స్మరతి-నిత్యశః

తస్య-అహం-సులభః-పార్థ-నిత్యయుక్తస్య-యోగినః

పార్థ=అర్జునా, యః= ఎవడు, అనన్యచేతాః= అనన్యచిత్తముతో, సతతం=సదా, నిత్యశః= అనుదినము, మాం = నన్ను, స్మరతి=తలంచుచున్నాడో, నిత్యయుక్తస్య=నిత్యయుక్తుడైన, తస్య యోగినః= ఆ యోగికి, అహం = నేను, సులభః= సులభుడను.

పార్థా ! నిత్యము నిరంతరము అనన్యభావముతో చిత్తమును నాయందే నిలిపి, పురుషోత్తముడనైన నన్నే స్మరించుచు, సంతతము మత్పరాయణుడైన యోగికి నేను సులభుడను. అనగా అతనికి నేను సులభముగా లభింతును.

15 మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్।

నాప్నువంతి మహాత్మనః సంసిద్ధిం పరమాం గతాః ॥

మాం- ఉపేత్య-పునర్జన్మ-దుఃఖాలయం-అశాశ్వతం

న- ఆప్నువంతి-మహాత్మానః-సంసిద్ధిం-పరమాం-గతాః

పరమాం= ఉత్తమమైన, సంసిద్ధిం = మోక్షమును, గతాః= పొందిన, మహాత్మానః= మహాత్ములు, మాం = నన్ను, ఉపేత్య = పొంది, దుఃఖాలయం= దుఃఖమునకు స్థానము, అశాశ్వతం = అనిత్యమును నగు, పునర్జన్మ = పునర్జన్మమును, నాప్నువంతి = పొందరు.

పరమసిద్ధిని పొందిన మహాత్ములు నన్ను చేరిన పిదప దుఃఖములకు నిలయమైన, క్షణభంగురమైన పునర్జన్మను తిరిగి పొందరు.

16 ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున ।

మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే ॥

ఆబ్రహ్మ భువనాత్-లోకాః-పునరావర్తినః-అర్జున

మాం- ఉపేత్య-తు-కౌంతేయ-పునర్జన్మ-న-విద్యతే

అర్జున=అర్జునా, ఆబ్రహ్మభువనాత్= బ్రహ్మలోకము వరకును గల, లోకాః= లోకములు, పునరావర్తినః= మరల పుట్టుకను కలిగించునవి, కౌంతేయ=అర్జునా, మాం = నన్ను, ఉపేత్య తు = పొందిన మాత్రముననే, పునర్జన్మ = పునర్జన్మము, న విద్యతే= కలుగదు.

అర్జునా ! బ్రహ్మలోకపర్యంతము ఉన్న సమస్తలోకములును పునరావృత్తములు. కౌంతేయా ! కనుక నన్ను చేరినవానికి పునర్జన్మ లేదు.

17 సహస్రయుగపర్యంతమ్ అహర్యద్బ్రహ్మణో విదుః ।

రాత్రిం యుగసహస్రాంతాం తేఽహోరాత్రవిదో జనాః ॥

సహస్రయుగపర్యంతం-అహః-యత్-బ్రహ్మణః-విదుః

రాత్రిం-యుగ సహస్రాంతాం-తే-అహోరాత్రవిదః-జనాః

అహోరాత్రవిదః=రాత్రింబవళ్ళ పరిణామమును ఎరిగిన, తేజనాః= ఆ జనులు, బ్రహ్మణః = బ్రహ్మకు, యత్ = ఏది, అహః= పగలో, (తత్=దానిని), సహస్రయుగ పర్యంతం = వేయి యుగముల పరిమితిగల దానినిగను, రాత్రిం=రాత్రిని, యుగ సహస్రాంతాం=వేయి యుగముల పరిమితిగల దానినిగను, విదుః= తెలిసికొని యున్నారు.

వేయి చతుర్యుగముల కాలము బ్రహ్మకు ఒక పగలు అనియు, అదే కాలము ఆ బ్రహ్మకు ఒక రాత్రియనియు తెలిసిన యోగులు కాలతత్త్వమును నిజముగా ఎఱిగినవారు.

18 అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవంత్యహరాగమే ।

రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥

అవ్యక్తాత్-వ్యక్తయః-సర్వాః-ప్రభవంతి-అహరాగమే

రాత్ర్యాగమే-ప్రలీయంతే-తత్ర- ఏవ-అవ్యక్తసంజ్ఞకే

అహరాగమే=పగటి ప్రారంభమునందు, అవ్యక్తాత్ = అవ్యక్తము నుండి, సర్వాః వ్యక్తయః= సమస్త వ్యక్తరూపములు, ప్రభవంతి=కలుగుచున్నవి, రాత్ర్యాగమే= రాత్రి కలిగినపుడు, అవ్యక్తసంజ్ఞకే = అవ్యక్తమనబడు, తత్ర ఏవ=దానియందే, ప్రలీయంతే= లీనమగుచున్నవి.

చరాచర ప్రాణులన్నియును బ్రహ్మయొక్క పగటి కాలము ప్రారంభము కాగానే అవ్యక్తమునుండి(బ్రహ్మయొక్కసూక్ష్మశరీరమునుండి) ఉత్పన్నములగును. మఱల బ్రహ్మయొక్క రాత్రికాలము ప్రారంభసమయమున అవి అదే అవ్యక్తమునందు లీనమగును.

19 భూతగ్రామః స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।

రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥

భూతగ్రామః-సః- ఏవ-అయం-భూత్వా-భూత్వా-ప్రలీయతే

రాత్ర్యాగమే-అవశః-పార్థ-ప్రభవతి-అహరాగమే

పార్థ=అర్జునా, భూతగ్రామః= భూత సమూహమును, స ఏవ అయం=అదియే, అవశః= వశములేక, రాత్రాగ్యమే = రాత్రి ప్రారంభమైనపుడు, భూత్వా భూత్వా= మరల మరల,

ప్రలీయతే= లీనమగుచున్నది, అహరాగమే= పగలు వచ్చినపుడు, ప్రభవతి= పుట్టుచున్నది.

పార్థా! ఈ ప్రాణి సముదాయము ప్రకృతివశమున మాటిమాటి కిని ఉత్పన్నమగుచుండును. రాత్రి ప్రారంభకాలమున లీనమగుచుండును. పగటి ప్రారంభ కాలమున పుట్టుచుండును.

20 పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్ సనాతనః ।

యః స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥

పరః-తస్మాత్-తు-భావః-అన్యః-అవ్యక్తః-అవ్యక్తాత్- సనాతనః

యః-సః-సర్వేషు-భూతేషు-నశ్యత్సు-న-వినశ్యతి

యః= ఏ, భావః తు = భావము అయితే, తస్మాత్ = ఆ, అవ్యక్తాత్ = అవ్యక్తము కంటెను, అన్యః= ఇతరమైనదియును, పరః= ఉత్తమమైనదియును, అవ్యక్తః=వ్యక్తము కానిదియును, సనాతనః= శాశ్వతమైనదియునగు, సః= ఆ, భావః=భావము, సర్వేషు భూతేషు= సమస్త భూతములు, నశ్యత్సు = నశించుచున్నను, న వినశ్యతి=నశింపదు.

ఆ అవ్యక్తముకంటెను పరమైన విలక్షణమైన సనాతనమైన అవ్యక్తభావమే ఆ పరమపదము. ప్రాణులన్నియు నశించినను ఆ పరమ పురుషుడు మాత్రము నశింపడు.

21 అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః తమాహుః పరమాం గతిమ్ ।

యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ ॥

అవ్యక్తః-అక్షరః- ఇతి- ఉక్తః-తం- ఆహుః-పరమాం-గతిం

యం-ప్రాప్య-న-నివర్తంతే-తత్-ధామ-పరమం-మమ

అవ్యక్తః=అవ్యక్తుడు, అక్షరః=అవినాశి, ఇతి=అని, ఉక్తః=చెప్పబడిన, తం= ఆ పరమాత్మను, పరమాం= ఉత్తమమైన, గతిం=స్థానముగా, ఆహుః= చెప్పుచున్నారు, యం=దేనిని, ప్రాప్య=పొంది, న నివర్తంతే=తిరిగిరారో, తత్=అట్టి, మమ=నాయొక్క, ధామ=స్థానము, పరమం=శ్రేష్ఠమైనది.

ఈ అవ్యక్తమునే అక్షరము అనియు అందురు. ఇదియే పరమగతి అనియుఅందురు. ఈ సనాతన - అవ్యక్తమును అనగా నా పరంధామమును చేరినవారు మఱల తిరిగిరారు.

22 పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।

యస్యాంతఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్ ॥

పురుషః-సః-పరః-పార్థ-భక్త్యా-లభ్యః-తు-అనన్యయా

యస్య-అంతఃస్థాని-భూతాని-యేన-సర్వం- ఇదం-తతం

పార్థ=అర్జునా, భూతాని = భూతములు, యస్య= ఎవనియొక్క, అంతఃస్థాని=లోపలనున్నవో, యేన= ఎవనిచేత, సర్వం= సమస్తమైన, ఇదం= ఈ జగత్తు, తతం=వ్యాప్తమైనదో, సః= ఆ, పరః= ఉత్తముడైన, పురుషః= పురుషుడు, అనన్యయా = ఏకాగ్రమైన, భక్త్యా తు = భక్తి చేతనే, లభ్యః=పొందదగినవాడు.

ఓ పార్థా! సమస్త ప్రాణులు ఆపరమాత్మ యందే అంతర్గతములై యున్నవి. ఆ పరమాత్మచేతనే ఈ జగత్తంతయు వ్యాప్తమై ఉన్నది. అట్టి - సనాతన - అవ్యక్త పరమ పురుషుడు అనన్యభక్తి ద్వారా మాత్రమే లభ్యముకాగలడు.

23 యత్ర కాలే త్వనావృత్తిమ్ ఆవృత్తిం చైవ యోగినః ।

ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ ॥

యత్ర-కాలే-తు-అనావృత్తిం- ఆవృత్తిం-చ- ఏవ-యోగినః

ప్రయాతాః-యాంతి-తం-కాలం-వక్ష్యామి-భరతర్షభ

భరతర్షభ=అర్జునా, యత్ర= ఏ, కాలే తు = కాలమునందైతే, ప్రయాతాః= గతించిన, యోగినః=యోగులు, అనావృత్తిం= జన్మ రాహిత్యమును, యత్ర = ఏ, కాలే = కాలమునందు, ప్రయాతాః= గతించిన, ఆవృత్తిం చ ఏవ= పునర్జన్మమును, యాంతి= పొందుచున్నారో, తం= ఆ, కాలం=కాలమును, వక్ష్యామి= చెప్పుచున్నాను.

ఓ భరతశ్రేష్ఠా! ఏ కాలమునందు దేహత్యాగమును చేసిన యోగులు తిరిగిరాని గతిని చేరుదురో, మఱియు ఏకాలమునందు దేహత్యాగము చేసినవారు తిరిగివచ్చు గతిని పొందుదురో అటువంటి కాలములను, అనగా రెండు మార్గములను చెప్పుచున్నాను.

24 అగ్నిర్జ్యోతిరహః శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్ ।

తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥

అగ్నిః-జ్యోతిః-అహః-శుక్లః-షణ్మాసాః- ఉత్తరాయణం

తత్ర-ప్రయాతాః-గచ్ఛంతి-బ్రహ్మ-బ్రహ్మవిదః-జనాః

అగ్నిః=అగ్నియును, జ్యోతిః=తేజమును, అహః=పగలును, శుక్లః= శుక్లపక్షమును, షణ్మాసాః= ఆరుమాసములునుగల, ఉత్తరాయణం= ఉత్తరాయణమును, తత్ర = ఆ కాలమునందు, ప్రయాతాః= చనిపోయిన, బ్రహ్మవిదః= బ్రహ్మవేత్తలగు, జనాః= జనులు, బ్రహ్మ = బ్రహ్మమును, గచ్ఛంతి= పొందుచున్నారు.

బ్రహ్మవేత్తలైన యోగులు జ్యోతిర్మయమార్గముద్వారా బ్రహ్మపదప్రాప్తి నందుదురు. ఈ జ్యోతిర్మయ మార్గమునకు అధిదేవత అగ్ని. దేహత్యాగము చేసిన ఆ యోగులను క్రమముగా పగలు శుక్లపక్ష ఉత్తరాయణ - అభిమాన దేవతలు కొనిపోయి, పరమపదమును చేర్చుదురు.

25 ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్ ।

తత్ర చాంద్రమసం జ్యోతిః యోగీ ప్రాప్య నివర్తతే ॥

ధూమః-రాత్రిః-తథా-కృష్ణః-షణ్మాసాః-దక్షిణాయనం

తత్ర-చాంద్రమసం-జ్యోతిః-యోగీ-ప్రాప్య-నివర్తతే

ధూమః=ధూమము, రాత్రిః=రాత్రి, తథా= ఆ రీతిగనే, కృష్ణః=కృష్ణపక్షము, షణ్మాసాః= ఆరుమాసములుగల, దక్షిణాయనం=దక్షిణాయనమును, యోగీ=యోగి, తత్ర = ఆ మార్గమునందు, చాంద్రమసం= చంద్రసంబంధమైన, జ్యోతిః=జ్యోతిని, ప్రాప్య=పొంది, నివర్తతే= పునర్జన్మము నెత్తుచున్నాడు.

అట్లే సకామకర్మయోగులు ధూమ్రమార్గముద్వారా స్వర్గాదిలోకములను చేరుదురు. దేహత్యాగము చేసిన ఈ కర్మయోగులను క్రమముగా రాత్రి, కృష్ణపక్ష, దక్షిణాయన - అభిమానదేవతలు కొనిపోయి, స్వర్గాదిలోకము లను చేర్చుదురు. వారు అచట చాంద్రమసజ్యోతిని పొంది, అనగా తమశుభకర్మ ఫలములను అనుభవించి, తిరిగి పున ర్జన్మ నెత్తుచున్నారు.

26 శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ।

ఏకయా యాత్యనావృత్తిమ్ అన్యయావర్తతే పునః ॥

శుక్లకృష్ణే-గతీ-హి- ఏతే-జగతః-శాశ్వతే- మతే

ఏకయా-యాతి-అనావృత్తిం-అన్యయా- ఆవర్తతే-పునః

శుక్లకృష్ణే= శుక్లకృష్ణములైన, ఏతే = ఈ , గతీ హి = గతులు, జగతః=జగత్తునకు, శాశ్వతే= శాశ్వతములని, మతే = తలంపబడుచున్నవి, ఏకయా= ఒక మార్గముచే, అనావృత్తిం= జన్మరాహిత్యమును, యాతి= పొందుచున్నాడు, అన్యయా= రెండవ మార్గముచే, పునః=తిరిగి, ఆవర్తతే= జన్మించుచున్నాడు.

ఈ రెండు మార్గములకును శుక్ల, కృష్ణమార్గములనియు వ్యవహారము గలదు. ఇవి సనాతనములు, శుక్లమార్గమున వెళ్లువారు పరమగతిని పొంది తిరిగిరారు. కృష్ణమార్గమున వెళ్ళువారు తిరిగివచ్చి జననమరణచక్రములో పడుదురు.

27 నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన ।

తస్మాత్ సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥

న- ఏతే-సృతీ-పార్థ-జానన్-యోగీ-ముహ్యతి-కశ్చన

తస్మాత్-సర్వేషు-కాలేషు-యోగయుక్తః-భవ-అర్జున

పార్థ=అర్జునా, ఏతే= ఈ రెండైన, సృతీ= మార్గములను, జానన్=తెలిసిన, యోగీ = యోగి, కశ్చన= ఎవడును, న ముహ్యతి= మోహమునొందదడు, తస్మాత్=అందువలన, సర్వేషు= సమస్తమైన, కాలేషు= కాలముల యందును, అర్జున=అర్జునా, యోగయుక్తః= యోగయుక్తుడవు, భవ=కమ్ము.

పార్థా ! ఈ విధముగా ఈ రెండు మార్గముల తత్త్వములను తెలిసికొన్నయోగి మోహమునపడడు. కావున అన్నికాలముల యందును నీవు యోగివి కమ్ము.

28 వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ

దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।

అత్యేతి తత్సర్వమిదం విదిత్వా

యోగీ పరం స్థానముపై తిచాద్యమ్ ॥

వేదేషు-యజ్ఞేషు-తపఃసు-చ- ఏవ దానేషు-యత్-పుణ్యఫలం-ప్రదిష్టం

అత్యేతి-తత్-సర్వం- ఇదం- విదిత్వా యోగీ-పరం-స్థానం- ఉపైతి-చ- ఆద్యం.

యోగీ=యోగి, ఇదం= దీనిని, విదిత్వా=గ్రహించి, వేదేషు= వేదముల యందును, యజ్ఞేషు = యజ్ఞములయందును, తపఃసు= తపముల యందును, దానేషు చ ఏవ= దానములయందునుగూడ, యత్= ఏ, పుణ్యఫలం= పుణ్యఫలము, ప్రదిష్టం= చెప్పబడినదో, తత్= ఆ , సర్వం= సర్వమును, అత్యేతి= అతిక్రమించుచున్నాడు, ఆద్యం మొదటిదైనదియును, పరం= ఉన్నతమైనదియునగు, స్థానం= స్థానమును, ఉపైతి చ = పొందుచున్నాడు.

ఈ తత్త్వరహస్యమును ఎఱిగిన యోగి వేదపఠనమువలనను, యజ్ఞదాన తపశ్చర్యాదుల వలనను కలుగు పుణ్యఫలమును మించి నిస్సందేహముగా ఉత్కృష్టమైన బ్రహ్మపదమును పొందుచున్నాడు.

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు

బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే అక్షరపరబ్రహ్మయోగో నామ

అష్టమోఽధ్యాయః